ఆలయాలు ముస్తాబు

- అయోధ్యలో నేడు బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ
- జిల్లాలోని ఆలయాలు విద్యుద్దీపాలతో అలంకరణ

బేల/తాంసి/బోథ్: అయోధ్యలోని బాలరాముడి విగ్రహప్రతిష్ఠ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఆలయాలు ముస్తాబైంది. విద్యుద్దీపాలతో అలంకరించారు. శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో బేలలోని శ్రీరామమందిరాన్ని అరటితోరణాలు, కషాయ జెండాలతో ముస్తాబుచేశారు. సోమవారం అయోధ్యలో జరిగే మహోత్సవాన్ని స్థానికంగా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. తాంసి, భీంపూర్ మండలాల్లోని ఆలయాలను శుద్ధి చేశారు. పందిళ్లను వేసి కాషాయ జెండాలతో సిద్ధం చేశారు. బోథ్ మండలం సొనాల గ్రామంలోని రామాలయం విద్యుద్దీపాలతో అలంకరించారు. రాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వీక్షించడానికి ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు.

దీపాయిగూడ రామాలయంలో..

జైనథ్: మండలంలోని దీపాయిగూడ రామాలయంలో ఆదివారం ప్రత్యేక భజన, సంకీర్తన గావించారు. ఉదయం పల్లకిలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించి గ్రామంలోని ప్రధాన వీధులగుండా శోభాయాత్ర నిర్వహించారు. అయోధ్య రామాలయంలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం సందర్భంగా ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం రాత్రి స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. రామాలయంలో సోమవారం కలాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.

అయోధ్య అక్షింతల పంపిణీ

నార్నూర్: మండలంలోని సుంగాపూర్ గోండుగుడా గ్రామస్తులు ఎడ్ల బండితో ఆదివారం భారీ శోభాయాత్రగా వెళ్లి బాబేఝరి నుంచి అయోధ్య అక్షింతలను తీసుకువచ్చారు. సుంగాపూర్ కొలాంగూడ గ్రామస్తులు తండా నుంచి అక్షింతలను సంప్రదాయ డోలు వాయిద్యాలతో స్వీకరించారు. చోర్గవ్ గ్రామంలో యువతి కలశం పూజతో భారీ శోభాయాత్ర నిర్వహించారు. జైశ్రీరామ్ నినాదంతో గిరిజన గ్రామాలు మార్మోగుతున్నాయి.



బోథ్: విద్యుద్దీపాలతో సొనాలలోని రామాలయం



బేలలో ముస్తాబైన శ్రీరామమందిరం ప్రాంగణం

ఆదిలాబాద్‌రూరల్: చిచ్‌ధరి, గొండుగూడ గ్రామాల్లో ఉపాధ్యాయ సంఘ నాయకులు, రామభక్తులు కపిల్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతలను ఆదివారం పంపిణీ చేశారు. తొడసం కమలాకర్, ఆనంద్‌రావ్, మనోహర్, కర్నూ, బండు, సంజీవ్, గజానంద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జెండా ఎగరాలి

ఆదిలాబాద్: శ్రీరామజన్మభూమి అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపన నేపథ్యంలో ప్రతి ఇంటిపై శ్రీరాముడి జెండా ఎగరవేయాలని భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ రాజేష్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్‌నగర్ కాలనీలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లోక ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాముని జెండాలు, దీపాలు, జాగృతి పుస్తకాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రతి ఇంట్లో 5 దీపాలు వెలిగించి, దీపావళి జరుపుకోవాలన్నారు. శ్రీనివాస్, పవన్, గణేష్, శ్యామ్, ప్రకాశ్, పప్పు తదితరులు ఉన్నారు.



జైనథ్: శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

నేడు అన్నదానం

నేరడిగొండ: మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. హనుమాన్ ఆలయాల్లో ఈ వేడుకలు జరగనున్నాయి.

ఊరేగింపు జయప్రదం చేయండి

ఇచ్చోడ: మండల కేంద్రంలోని రెడ్డికాలనీ నుంచి సోమవారం ఉదయం 10 గంటలకు బోడగుట్ట వద్ద ఉన్న రామలక్ష్మణ మందిరం వరకు నిర్వహించనున్న ఊరేగింపును జయప్రదం చేయాలని కాలనీవాసులు కోరారు. రామలక్ష్మణ మందిరంలో నిర్వహించనున్న కల్యాణ కార్యక్రమానికి రెడ్డి కాలనీలో మహిళలు తలంబ్రాలను సిద్ధం చేశారు. రెండు రోజుల పాటు ఉపవాసాలు ఉండి తలంబ్రాలు తయారు చేసినట్లు మహిళలు తెలిపారు.

నిరంతర సాధనతోనే క్రీడా నైపుణ్యాలు

ఆదిలాబాద్: నిరంతర సాధనతోనే క్రీడా నైపుణ్యాలు మెరుగుపడతాయని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఆదిలాబాద్ క్రికెట్ లీగ్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై విజేత జట్టుకు ఛాంపియన్ ట్రోఫీని అందజేశారు. అంతకుముందు ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్లో జాహ్నవి క్రికెట్ క్లబ్, 11 స్టార్ క్రికెట్ క్లబ్ జట్లు హోరాహోరీగా పోరాడాయి. ఈ పోరులో 14 పరుగుల తేడాతో విజేతగా 11 స్టార్ నిలిచింది. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మంచి ప్రతిభ కనబర్చిన క్రికెటర్లు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ నాయకులు సాజిదొద్దీన్, విజ్జగిరి నారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, నాయకులు ప్రశాంత్, అయ్యూబ్ పాల్గొన్నారు.



విజేత జట్టుకు ట్రోఫీని అందిస్తున్న మాజీమంత్రి

28న టాలెంట్ టెస్ట్

ఆదిలాబాద్‌టౌన్: మావలలోని నలంద జూనియర్ కళాశాలలో ఈనెల 28న పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు టీపీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పూసం సచిన్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో మోడల్ టెస్ట్ కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టెస్టుకు పదో తరగతి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఉస్మానియా ప్రొఫెసర్లు, మేధావులతో వంద మార్కుల బిట్ పత్రం తయారు చేయించి రాష్ట్రవ్యాప్తంగా మోడల్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు వార్షిక పరీక్షల పట్ల భయం పోగొట్టడంతో వారిలో నైపుణ్యం పెంచేందుకు పరీక్ష ఎంతగానో దోహద పడుతుందన్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆత్రం తనుష్, ఉపాధ్యక్షుడు ఆడ అర్జున్, నాయకులు మోహన్, దేవరావు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

'తేజాపూర్‌ను దత్తత తీసుకుంటా'

నేరడిగొండ: మండలంలోని తేజాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకుంటానని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు ఆడే గజేందర్ అన్నారు. తేజాపూర్ సర్పంచ్ అల్లూరి ప్రఫుల్‌చందర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డితో కలిసి ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి సీతక్కను కలిసి వారిని పరిచయం చేయించారు. ఈ సందర్భంగా తేజాపూర్ నుంచి నేరడిగొండ వెళ్లే దారిని బీటీ రోడ్డు మంజూరుతోపాటు వంతెన నిర్మించాలని వినతిపత్రాన్ని అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. తలమడుగు, బజార్‌హత్నూర్ జెడ్పీటీసీలు గోక గణేష్ రెడ్డి, నర్సయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



మంత్రి సీతక్కకు సర్పంచ్‌ను పరిచయం చేయిస్తున్న గజేందర్

క్లుప్తంగా

సనాతన ధర్మపరిరక్షణకు పాటుపడాలి



సుహాసినిరెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

ఆదిలాబాద్: సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని యోగా భవన్‌లో బొందిలి రాజపుత్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి మిలన్ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి తరానికి సనాతన ధర్మ పరిరక్షణ ప్రాశస్త్యాన్ని తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ఏటా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా మహిళలకు వాయినాలు ఇచ్చారు. అనంతరం ఆమెను సంఘం సభ్యులు సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వాయినాల కార్యక్రమానికి సుహాసిని రెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మనీషా, కౌన్సిలర్ ఆకుల ప్రవీణ్, బొందిలి రాజ్‌పుత్ సంఘం అధ్యక్షుడు స్వదీప్ సింగ్ ఠాకూర్, విజయ్‌సింగ్, జీఎస్ సతీష్, కరణ్ సింగ్, షాక్రిసింగ్, స్వరాజ్ సింగ్, మహేందర్, కిషన్ పాల్గొన్నారు.

ఆదివాసీ పర్ధాన్ సంఘం మండల అధ్యక్షుడిగా కేశవ్‌రావ్



సన్మానిస్తున్న సంఘ నాయకులు

ఉట్నూర్‌రూరల్: ఆదివాసీ పర్ధాన్ సంఘం ఉట్నూర్ మండల అధ్యక్షుడిగా మెస్రం కేశవ్ రావును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఆయన్ను సభ్యులు సన్మానించారు. డివిజన్ అధ్యక్షుడు గేడం నిరంజన్, ప్రధాన కార్యదర్శి ఆత్రం నారాయణ్, సంఘ నాయకులు శేషనారాయణ్, సిడాం భీంరావు, శంకర్, బాలాజీ, వెంకటేశ్, సంతోశ్, శ్యాం, మహేశ్, అర్జున్, రమేశ్, మారుతి పాల్గొన్నారు.

శైలానిబాబా దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే



ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

నార్నూర్: మండలంలోని నాగల్‌కొండా గ్రామంలో ఉన్న శైలానిబాబా దర్గాను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆదివారం సందర్శించారు. చాదర్ సమర్పించి ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అదే గ్రామానికి చెందిన జాదవ్ హేమంత్ ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన విషయాన్ని తెలుసుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. సర్పంచ్ సునీత నారాయణ్ జాదవ్, ఎంపీటీసీ కళావతి ఉత్తం బాదావత్, హాజ్ కమిటీ సభ్యుడు ఇంతియాజ్ లాల ఉన్నారు.

'సమస్యలు పరిష్కరిస్తాం'

బేల: మండలంలోని పిటగావ్ గ్రామంలో సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డిలు స్థానిక సర్పంచ్ జాదవ్ సీతారాంతో కలిసి ఆయా కాలనీల్లో ఆదివారం తిరుగుతూ సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు సమస్య, పాఠశాల భవనం, శ్మశానవాటికలో విద్యుత్ సౌకర్యం తదితర ప్రధాన సమస్యలను గుర్తించామని తెలిపారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గావుండే ఘణేశ్యాం, నాయకులు వాంఖడే రూప్‌రావు, విలాస్‌పటేల్, గోడే అవినాష్, బొమ్రే శంకర్, సాగర్ తదితరులు ఉన్నారు.

రజక సభ్యత్వ నమోదు ప్రారంభం

ఆదిలాబాద్‌రూరల్: రజక సంఘం పట్టణ కార్యవర్గ ఎన్నికల్లో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అడహక్ కమిటీ సభ్యుడు సంతోష్ ఆదివారం ప్రారంభించారు. సంఘ భవనంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి రజక కులస్తులు తమ పేర్లు నమోదు చేసుకుని సభ్యత్వం తీసుకోవాలన్నారు. నాయకులు రాజేశ్వర్, అంజన్న, స్వామి, దేవిదాస్, జ్ఞానేశ్వర్, గంగాధర్, నరేందర్, రాజన్న, భూమన్న, శ్యామ్, పోశెట్టి తదితరులు ఉన్నారు.

కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి

ఎదులాపురం: కామ్రేడ్ లెనిన్ ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకుడు జగన్‌సింగ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ప్రజాపంథా జిల్లా కార్యాలయంలో లెనిన్ శత వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమించిన మహానేత లెనిన్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేశారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

సీపీఐ ఆధ్వర్యంలో..

సీపీఐ జిల్లా కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వినోద్ కుమార్, వెంకట్, సురేష్, నలినిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

నేరడిగొండ: క్రీడలతో స్నేహభావం పెంపొందడమే కాకుండా శారీరకంగా దారుఢ్యంగా ఉంటారని ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. విజయదేవరకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కుంటాల ఎక్స్‌రోడ్ మైదానంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ ఫైనల్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పోటీల్లో విజేతగా నిలిచిన మంచిర్యాల జట్టుకు రూ.20వేలు, ఆదిలాబాద్ జట్టుకు ద్వితీయ బహుమతిగా రూ.10వేలు, తృతీయ బహుమతిగా నందిగామ జట్టుకు రూ.5వేలు, నాలుగో బహుమతిగా నేరడిగొండ జట్టుకు రూ.5వేలు అందజేశారు. వాలీబాల్ పోటీల్లో మొత్తం 12 జట్లు పాల్గొన్నట్లు ఫౌండేషన్ అధ్యుడు నక్క గణేశ్ తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 10, 11న హైదరాబాద్‌లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ టెక్నికల్ ఆఫీసర్స్ రాజు, సాఫ్ట్‌బాల్ జిల్లా ఉపాధ్యక్షుడు గోడం జ్యోతిరామ్, గంగాధర్, సంజు, జమున, సంజీవ్, యశ్వంత్‌రావు పాల్గొన్నారు.



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న ఎంపీపీ

క్రీడలతోనే మానసికోల్లాసం

నార్నూర్: క్రీడలతోనే మానసికోలాస్లం కలుగుతుందని శ్రీమూర్తి రాములు దేవాలయ పీఠాధిపతి శ్రీరామ్ మహారాజ్ అన్నారు. మండలంలోని చోర్గావ్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ మూర్తి రాములు క్రికెట్ టోర్నమెంట్‌ను నంగారా భేరి జిల్లా అధ్యక్షుడు జాదవ్ సంజీవ్ నాయక్‌తో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి రూ.5వేలు ఆర్థిక సాయాన్ని ప్రకటిస్తున్నట్లు సంజీవ్ నాయక్ తెలిపారు. ఆటలో మంచి ప్రథమ కనబర్చిన వారికి రూ.వెయ్యి బహుమతి ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గ్రామపెద్దలు రమేశ్‌నాయక్, నచ్చోదు లాటియా, అర్జున్ లాటియా, రాజేష్ నాయక్, ఉత్తం, షేర్ సింగ్, గోవింద్, సింగపూర్ సర్పంచ్ ప్రేమ్‌సింగ్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న శ్రీరామ్ మహారాజ్, జాదవ్ సంజీవ్ నాయక్

సర్కారు బడులను తీర్చిదిద్దుతాం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఉట్నూర్‌రూరల్: ప్రైవేటు దీటుగా సర్కారు బడులు తీర్చిదిద్దుతామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. మండలంలోని లక్కారం పంచాయతీ పరిధిలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాల నూతన భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ముందుగా పాఠశాల ఆవరణలో డీఈవో ప్రణీత, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివితే లక్ష్యాన్ని సాధిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టిసారించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ జైవంత్‌రావు, సర్పంచ్ జనార్ధన్, హెచ్ఎం ఆశన్న, ఉపాధ్యాయులు శామ్యూల్, శ్రీనివాస్, వీరయ్య, గణేశ్, నాయకులు మహేందర్, ఇమ్రాన్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఉట్నూర్‌రూరల్: గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న దినసరి ఉద్యోగులు, పార్ట్‌టైం వర్కర్లు, పారిశుధ్య వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును ఆదివారం కలిసి వినతిపత్రం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే.. ఐటీడీఏ పీవోకు ఫోన్‌లో మాట్లాడది సమస్య పరిష్కరించాలన్నారు. పెండింగ్ బకాయిలు, వేతనాల పెంపు, వర్కర్లకు దుస్తులు త్వరలో అందిస్తామని పీవో తెలిపారని నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు కేబీసీ నారాయణ పేర్కొన్నారు.

జంగుబాయి ఉత్సవాలను విజయవంతం చేయండి

ఉట్నూర్‌రూరల్: కుమురంభీం జిల్లా కెరమెరి మండలం కోట పరందోలి జంగుబాయి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలను విజయవంతం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కోరారు. ఉట్నూర్‌లో జంగుబాయి ఉత్సవాల గోడ ప్రతులను కమిటీ సభ్యులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 25న ఉదయం జంగుబాయి దేవస్థానంలో మహాపూజ ఉంటుందని తెలిపారు. ముగింపు కార్యక్రమం వచ్చే నెల 8న ఉంటుందని పేర్కొన్నారు. ఎంపీపీ జైవంతరావు, సర్పంచ్ జనార్దన్, జంగుబాయి దేవస్థానం కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ లీగ్ విజేత ఫియర్‌లెస్ ఫైటర్

బోథ్: ఐపీఎల్ తరహాలో బోథ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్)ను ఏర్పాటు చేసి కొన్నిరోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ ఆదివారంతో ముగిసింది. ఫైనల్‌లో ఫియర్‌లెస్ ఫైటర్, గోల్డెన్ ఈగల్స్ తలపడగా, ఫియల్‌లెస్ ఫైటర్ జట్టు గెలుపొంది సిరీస్‌ను కైవసం చేసుకుంది. రన్నరప్‌గా గోల్డెన్ ఈగల్స్ నిలిచింది. విజేత జట్టుకు రూ.20 వేల బహుమతితో పాటు కప్పును ఎస్సై రాము అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన గోల్డెన్ ఈగల్స్ జట్టుకు స్థానిక యువకుడు మీర్ ఇర్షాద్ అలీ స్పాన్సర్‌గా ఉండి రూ.10 వేల బహుమతిని అందజేశారు. ఎన్ఎస్‌యూఐ సభ్యులు గౌతమ్‌రెడ్డి, మల్లెపూల మహేందర్, కిరణ్‌రెడ్డి, మాజీద్, శైలన్‌రెడ్డి, నసీర్, రాము, లింగారెడ్డి, అనిల్, సాయి పాల్గొన్నారు.

బీసీ గురుకులాల సమస్యలు పరిష్కరించాలి

ఇచ్చోడ: బీసీ గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అరెల్లి మల్లేశ్ కోరారు. మండల కేంద్రంలో బీసీ గురుకుల పాఠశాల సందర్శనలో భాగంగా ఇక్కడకు వచ్చిన బీసీ గురుకులాల డిప్యూటీ సెక్రటరీ తిరుపతిని కలిశారు. ఈ సందర్భంగా బీసీ గురుకులాల్లో సమస్యలపై చర్చించారు. అద్దె భవనాల్లో అరకొర సౌకర్యాల మధ్య పాఠశాలలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం సొంత భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జన్నారపు సాయి, ఎంఎస్‌పీ నాయకులు మచ్చ గంగయ్య మండల అధ్యక్షులు, చిట్టి రవి, పట్టణ అధ్యక్షుడు దుబ్బాక చందు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం శాలువతో ఘనంగా సత్కరించి పూలమొక్క అందజేశారు. కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా కృషి చేయాలని కోరగా, సానుకూలంగా స్పందించారు. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానం

ఆదిలాబాద్‌టౌన్: బేల మండల కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీకి చెందిన ధోని పోచన్నకు తెల్ల రక్తకణాలు తక్కువ ఉండడంతో కుటుంబ సభ్యులు ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మాడవార్ హరీశ్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించి ఏబీవీపీ సభ్యులతో ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేయించారు. కృష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

ఇచ్చోడ: ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశాల కోసం ఈనెల 23 వరకు దరఖాస్తుల గడువు పొడిగించినట్లు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ ఆదివారం తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 11న రాతపరీక్ష నిర్వహించి, మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 180042545678 టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

కేంద్ర పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూర్‌రూరల్: కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కొండేరి రమేశ్ కోరారు. మండలకేంద్రంలో ఆదివారం వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలు, చేపట్టిన అభివృద్ధిని ప్రచార రథంలోని ఎల్ఈడీ ద్వారా ప్రజలు వీక్షించారు. అనంతరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఎస్‌బీఐ, పంచాయతీ సిబ్బంది, బీజేపీ నాయకులు వెంకటేశ్, సతీశ్, గోపి, రవి, ల్కోబ్ , రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆర్థికసాయం

నేరడిగొండ: మండలంలోని చిన్నబుగ్గారం గ్రామానికి చెందిన గణేశ్ యూత్ సభ్యులు ఉదారతను చాటారు. అదే గ్రామానికి చెందిన రాథోడ్ భిక్యా కుమారుడి తెరవి కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఆ కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

అంబేడ్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు

ఇంద్రవెల్లి: ఈనెల 26న గణతంత్ర వేడుకలు పురస్కరించుకుని మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో ఆదివారం హెల్ప్‌వీల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అంబేడ్కర్ జీవిత చరిత్రపై ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అంబేడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్, హెల్ప్‌వీల్ ఫౌండేషన్ సభ్యులు కాంబ్లే అతిష్, బాబా, సూరజ్, దళిత సంఘాల నాయకులు రాజువర్ధన్, శివాజీ, సంతోష్, సత్యానంద్, దత్తా ఉన్నారు.

రేపు రౌండ్ టేబుల్ సమావేశం

ఎదులాపురం: జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ మంజూరు చేయాలని, సీసీఐ పరిశ్రమ తెరిపించాలని, విమాన శ్రయం నిర్మించాలని, పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం నిధులు కేటాయించాలని కోరారు.

వధూవరుల పరిచయ వేదికకు స్పందన

ఆదిలాబాద్‌రూరల్: పట్టణంలోని న్యూ అంబేడ్కర్ భవనంలో సమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వధూవర పరిచయ వేదికకు స్పందన లభించింది. వధూవరులు వారి పేర్లను నమోదు చేసుకున్నారు. నిర్వాహకులు సత్యవన్ చిక్టే, సమాత ఫౌండేషన్ అధ్యక్షుడు అనిల్ సాల్వే, నాయకులు భూమన్న, సోనేరావ్, గణేశ్, సంగీత ఉన్నారు.

ఎస్పీని కలిసిన టీడీపీ నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గౌస్ అలంను టీడీపీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎస్పీని కలిసి శాలువతో సన్మానించారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు ఎండీ రఫీక్, తెలుగు యువత అధ్యక్షుడు గాలిపెల్లి నాగన్న, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్, షేక్ అహ్మద్ తదితరులు ఉన్నారు.